## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, జనవరి 4 : విద్యుత్‌లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ నిలోఫర్ హస్పిటల్ ఫీడర్,11 కేవీ ఫ్యాప్సి ఫీడర్‌లలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ప్రకటనలో తెలిపారు.

**ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు..**

నిలోఫర్ హస్పిటల్, లక్డీకాపూల్, ఏసీ గార్డ్స్, సలీం ఫంక్షన్‌హాల్, నాంపల్లి పోలీస్ స్టేషన్, టౌన్‌ప్లానింగ్ కార్యాలయం, ఎన్నికల కమిషనర్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, గంగా జమున హోటల్ ప్రాంతాలు

**మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..**

క్రిమినల్ కోర్టు లైన్, దేవ్ బాగ్ (జంగం బస్తీ), ఫ్యాప్సి బిల్డింగ్, రెడ్‌హిల్స్, లక్డీకాపూల్ ప్రాంతాలు.

# సమగ్రాభివృద్ధే ధ్యేయం

**అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

కాచిగూడ, జనవరి 4 : అంబర్‌పేట నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా, ప్రజల సహకారంతో సమస్యలను పరిష్కరిస్తున్నట్లు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సమస్యలను తెలుసుకోవడానికి శనివారం కాచిగూడ డివిజన్‌లోని బండల్‌బస్తీ, పరిసర ప్రాంతాల్లో జలమండలి అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల కంటే అంబర్‌పేటను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థను ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. యుద్ధ ప్రతిపాదికన సత్వర చర్యలు చేపడుతూ ఐదు డివిజన్లను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ, మౌలిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎర్ర బీష్మాదేవ్, జగ్గుయాదవ్, ఓం ప్రకాశ్‌యాదవ్, డాక్టర్ శిరీషాయాదవ్, శ్రీకాంత్‌యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.



బండల్‌బస్తీలో డ్రైనేజీ సమస్యను తెలుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

# అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి



మెహిదీపట్నం, జనవరి 4 : చెన్నయ్‌లో జరిగిన డ్రాగ్ రేస్ చాంపియన్ షిప్‌ను నాంపల్లి నియోజకవర్గం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎండీ.యూసుఫ్ కుమారుడు ఎండీ.రియాజ్ గెలుచుకున్నాడు. డ్రాగ్‌రేస్‌ను గెలిచిన రియాజ్ తన తండ్రి యూసుఫ్‌తో కలిసి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కేటీఆర్ రియాజ్‌ను అభినందించి యువత తెలంగాణకు అంతర్జాతీయ ఖ్యాతిని తేవాలన్నారు.

## ఇబాదత్‌ఖాన అక్రమాలకు చెల్లు

చార్మినార్ : అనధికారికంగా కొనసాగుతున్న కమిటీని రద్దు చేయాలని ఆదేశిస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై షియా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2018 నుంచి దారుల్‌షిఫాలో వక్ఫ్ బోర్డు అనుమతితో కొనసాగుతున్న ఇబాదత్ ఖానలో సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని షియా పెద్దలు వక్ఫ్‌బోర్డు, అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వక్ఫ్‌బోర్డు వాదనలు విన్న హైకోర్టు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇబాదత్ ఖానను రద్దు చేయాలని సూచించింది. సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు గుర్తింపు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు షియా కమిటీ మతపెద్దలు తెలిపారు. హైకోర్టు తీర్పుతో ఇబాదత్ ఖాన సభ్యులకు కట్టడి కాగలదని వెల్లడించారు. ఇక అక్రమాలకు తెర దించినట్లు హైకోర్టు తీర్పు వెల్లడించిదని అభిప్రాయపడ్డారు.

# స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి




అవసరమైన వంటసామగ్రి, అల్మారాలతో కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ ఆలిండియా అధ్యక్షుడు శ్రీనివాసన్, కార్యదర్శి రాంప్రకాశ్, మంజీరా సొసైటీ కార్యదర్శి కోటిరెడ్డి

అబిడ్స్, జనవరి 4 : అనాథ విద్యార్థులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ ఆలిండియా అధ్యక్షుడు బీఎస్ శ్రీనివాసన్, కార్యదర్శి రాం ప్రకాశ్, మంజీరా సొసైటీ కార్యదర్శి కోటిరెడ్డి, మంజుల కోరారు. రంగనాయకుల గుట్ట హయత్‌నగర్ కల్సాలోని సుధీర్ ఫౌండేషన్‌లోని 125 మంది అనాథ పిల్లలకు నెలకు సరిపడా రేషన్, మూడు అల్మారాలను అందజేశారు. ఈ సంవత్సరం సుధీర్ ఫౌండేషన్‌లోని అనాథలకు సరుకులను పంపిణీ చేయడంతో పాటు రాత్రి వారితో కలిసి డిన్నర్ చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మంజీరా సొసైటీ కార్యదర్శి కోటిరెడ్డి, మంజుల, వినయ్‌కుమార్, వికాస్, సతీశ్ కుమార్, గొరిగె శ్రీనివాస్, బి.సూర్యకుమార్ పాల్గొన్నారు.

# ఔత్సాహిక రచయితలు, దర్శకుల శిక్షణ శిబిరం



రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారథి, డా.మామిడి హరికృష్ణను సన్మానిస్తున్న తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఫౌండర్, ప్రెసిడెంట్ నాగబాలసురేశ్‌కుమార్

రవీంద్రభారతి : భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత్ కల్చరల్ అకాడమీ, ఓం సాయితేజ ఆర్ట్స్ సహకారంతో తెలుగు టెలివిజన్ రచయితల సంఘం శిక్షణ శిబిరం శనివారం రవీంద్రభారతిలో నిర్వహించారు. వక్తలుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పార్థసారథి, భాషా సాంస్కృతిక సంచాలకులు మామిడి హరికృష్ణ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఫౌండర్, ప్రెసిడెంట్ నాగబాల సురేశ్‌కుమార్ విచ్చేశారు. వక్తలు పార్థసారథి మాట్లాడుతూ.. తెలుగు టెలివిజన్ రచయితల సంఘం యువదర్శకులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. మంచి సినిమాతో సమాజంలో మార్పులు వస్తాయని, అది నిర్మాత, దర్శకుల బాధ్యత అని అన్నారు.నాగబాల ఔత్సాహిక రచయితలు, దర్శకులకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీశైలమూర్తి, ప్రముఖ డీఓపీ మీర్, దర్శకులు ప్రేమ్‌రాజు, చల్లా భానుకిరణ్ ,కర్ర నరేందర్‌రెడ్డి, చిత్తరంజన్‌దాస్, శ్రీనివాస్‌రాజు, రమోజు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు



బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కృష్ణగౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**- మెహిదీపట్నం**

# కురుమలకు నామినేటెడ్ పోస్టులివ్వాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, శ్రీనివాస్

కాచిగూడ, జనవరి 4 : తెలంగాణలో 12 శాతం ఉన్న కురుమలకు ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులివ్వాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. జోబ్బాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో విలేకరుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య విచ్చేశారు. కురుమల ఐక్యత చాటేందుకు 23న మదనపల్లిలో కురుమల రాష్ట్ర మహాసభను నిర్వహిస్తున్నట్లు, మహాసభకు కేంద్ర మంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ నాయకులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. వ్యాపారాలు చేసుకోవడానికి ప్రతి బీసీకి రూ.20 లక్షల బీసీ రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేశ్, వేముల రామకృష్ణ,అనంతయ్య, బాలయ్య ముదిరాజ్, నిఖిల్, రవియాదవ్ పాల్గొన్నారు.

## ముగిసిన స్ప్లాష్-2025 ఉత్సవాలు

కాచిగూడ : కొత్త ఆలోచనలతో దేశాభివృద్ధికి తోడ్పడాలని, లక్ష్యంతో చదువుకుంటే విజయాలు సాధించవచ్చని అసోసియేట్ డైరెక్టర్ అనుషా విజయ్‌కాంత్ అన్నారు. కాచిగూడ బద్రుక కళాశాల పీజీ (ఎంబీఏ) ఆధ్వర్యంలో స్ప్లాష్-2025 శనివారం రాత్రి ముగింపు వేడుకలు విద్యార్థులు సందడిగా నిర్వహించారు. ఫ్యాషన్ షో, డాన్స్ పోటీల్లో కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా అనుషా విజయ్‌కాంత్ విచ్చేశారు. విద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు. ర్యాన్ ట్యాక్స్ ఇండియా ఎన్‌ట్రోల్డ్ డైరెక్టర్ జీతల్ టక్కర్, లక్ష్మీనివాస్‌శర్మ,కళాశాల కార్యదర్శి శ్రీకిషన్ బద్రుక, రవి బద్రుక, డైరెక్టర్ జనరల్ అభిరామకృష్ణ, పీజీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, స్ప్లాష్ కన్వీనర్ డాక్టర్ ఎం.రాజేశ్వరి పాల్గొన్నారు.



# కొనసాగుతున్న కుస్తీ పోటీలు



జాలి హనుమాన్‌లోని కుడా మినీ స్టేడియంలో కుస్తీ పోటీలు కొనసాగుతున్నాయి. వీర్ బజరంగ్ కేసరిలో పాల్గొన్న నిర్వాహకులు ప్రవేష్‌సింగ్, మోడల్ కార్తీక్ రాఠితో బీజేపీ నాయకులు గోవింద్‌రాఠి పాల్గొని మాట్లాడారు. కుస్తీ పోటీలకు ప్రజల్లో ఆదరణ ఉందని, తర్ఫీదు పొందుతున్న వారు పోటీల్లో పాల్గొనడం వలన ప్రావీణ్యం పెరుగుతుందని గోవింద్‌రాఠి పేర్కొన్నారు.

**- అబిడ్స్**

## అజ్మీర్ రైలు ప్రారంభం



నగరం నుంచి ఉత్తర్‌ప్రదేశ్‌లోని అజ్మీర్‌లో జరుగుతున్న ఉర్సు ఉత్సవాలకు వెళ్లడానికి కేటాయించిన ప్రత్యేక రైలును నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ నాంపల్లి రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, ఎండీ.మూసా, సర్ఫరాజ్ సిద్దిఖీ, వసీం, డాక్టర్ షేక్ ఖాసీం పాల్గొన్నారు.

**- మెహిదీపట్నం**

# నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



సర్వే సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న రంగారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ అధికారి చంప్లా నాయక్

చార్మినార్, జనవరి 4 : నిలువ నీడలేని నిరుపేదలకు ప్రభుత్వం అందించే సొంత ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిష్పక్షపాతంగా సమగ్ర సమాచారం సేకరించాలని రంగారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ చంప్లనాయక్ తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో త్వరలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే సిబ్బందికి శనివారం చాంద్రాయణగుట్ట పరిధిలోని గ్రేస్ ప్యాలెస్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్ భంగా చంప్లనాయక్ మాట్లాడుతూ.. దరఖాస్తుచేసుకున్న ప్రతిఒక్కరి వివరాలు సమగ్రంగా స్వీకరించాలని సూచించారు. ప్రలోభాలకు లోనుకాకుండా, నిష్పక్షపాతంగా వివరాలను నమోదు చేయాలని సూచించారు. సాంకేతిక తప్పిదాలు లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. ఇండ్లు లేని నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తూ వారికి ఇండ్లు అందేవిధంగా సర్వే సిబ్బంది బాధ్యతగా వివరాలను సేకరించాలన్నారు.

సర్వే నిర్వహణపై హౌసింగ్ విభాగం అధికారులు సర్వే సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో పలు అంశాలపై అనుమానాలను నివృత్తి చేశారు. సమావేశంలో సంతోష్ నగర్, చాంద్రాయణ గుట్ట, ఫలక్‌నుమా, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు శైలజ, సురేందర్, అరుణకుమారి, ఇందిరమ్మ ఇండ్ల సర్వే విభాగం ఇన్‌చార్జి అధికారులు హుస్సేన్‌భాను, మహేశ్, ఆయా సర్కిళ్ల సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్లపై కేసు నమోదు

కాచిగూడ, జనవరి 4: పేకాట ఆడుతున్న 10 మందిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్, ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 10 మంది పేకాటరాయుళ్లు మహ్మద్ అర్షద్ అహ్మద్, సల్మాన్‌మాయిం, ముత్తూజా, నందీశ్, బేగ్, రిజ్వాన్, హకీం, హజీం, మిర్జా అహ్మద్, సయ్యద్ మోహినోద్దీన్ శుక్రవారం రాత్రి కాచిగూడలోని మహారాజ ఓయో హోటల్ గదిలో మూడు ముక్కలాట అడుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. కాచిగూడ పోలీసులు ఇంట్లో సోదాలు చేయగా రూ.46,690 , 13 సెల్‌ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు దొరికాయి. వాటిని స్వాధీనం చేసుకొని శనివార ంవారిని అరెస్ట్ చేసి, హోటల్ యాజమాని రాజేశ్, మేనేజర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. హోటల్ యాజమాని రాజేశ్ ఫరారీలో ఉన్నట్లు తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి కృషి



అంబర్‌పేట, జనవరి 4 : రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని పలు బస్తీల్లో శనివారం పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్, బాలకృష్ణ, బి.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్యం అందించాలి



పేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. గోల్కొండ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోల్కొండ ఏరియా దవాఖానకు వచ్చే రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంపత్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం**

# 12న సాంస్కృతిక సాహిత్య సంబురాలు

రవీంద్రభారతి, జనవరి 4 : సంక్రాంతిని పురస్కరించుకొని ఈ నెల 12న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంక్రాంతి సాహిత్య, సాంస్కృతిక సంబురాలు నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి మ్యూజిక్, డాన్స్ అకాడమీ ఫౌండర్, డైరెక్టర్ , టీవీ కొరియోగ్రాఫర్ ఈ.సూర్యతేజ సుభ్రాంత్ మాస్టర్ పేర్కొన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కార్యక్రమ బ్రోచర్‌ను డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాస్టర్‌తో కలిసి ఆవిష్కరించారు. సంబురాల్లో ప్రతిభావంతులైన ఏ వయసు వారైనా పాల్గొన వచ్చునన్నారు. పాల్గొన దలిచిన వారు ఈ నెల 10లోపు 7893940600 నంబర్‌లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో దైవజ్ఞశర్మ, సెన్సార్‌బోర్డు సభ్యులు కృష్ణాచారి శేషు, కోటేశ్వరరావు,లయన్ ఉమాశంకర్‌రెడ్డి, ప్రతిభరాజుగౌడ్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు




గోల్నాక : రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం బాపునగర్, చెన్నారెడ్డినగర్, న్యూపటేల్ నగర్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న స్పీడ్ బ్రేకర్ల పనులను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ..డివిజన్‌లోని పలు ప్రాంతాల్లోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు.


## సంక్రాంతి కోసం..

మెహిదీపట్నం : కార్వాన్, నానల్‌నగర్ డివిజన్‌లోని ఇందిరానగర్ ఫ్లోర్‌మిల్ వద్ద ఉన్న కోవెల రంగనాయక స్వామి ఆలయాన్ని సంక్రాంతి బ్రహ్మోత్సవాల కోసం సర్వాంగ సుందరంగా తయారు చేస్తున్నారు. ఆలయానికి రంగులు వేసే కార్యక్రమం శనివారం ప్రారంభించారు. కోవెల రంగనాయక స్వామి ఆలయం ఆవరణలో ఉన్న కొలనును శుభ్రం చేస్తున్నారు. కొలనులో స్నానాలు ఆచరిస్తే చర్మ రోగాలు పోతాయని ప్రతీతి, బ్రహ్మోత్సవాలకు ప్రజలు తరలి రావాలని ఈవో వసంత తెలిపారు.

# రానున్న రోజుల్లో ఉజ్వల భవిష్యత్



కాచిగూడ, జనవరి 4 : రానున్న రోజుల్లో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వి.బాలకిష్టారెడ్డి అన్నారు. బర్కత్‌పుర అవంతి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ప్రజ్ఞా-2025 పేరుతో జాతీయ సదస్సును శనివారం కాచిగూడ మున్నూరుకాపు సంఘం మ్యాడం అంజయ్య హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ప్రొ. ఎం.రామ్మోహన్‌రావు, ప్రొ.ఎస్.శ్రీనివాసమూర్తి, బీకే వసంతలక్ష్మి, అనుపమ రాజన్, అవంతి కళాశాలల వ్యవస్థాపకుడు, చైర్మన్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అవంతి కళాశాలల అధ్యక్షురాలు ఎం.జ్ఞానేశ్వరి, జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం.ప్రియాంక, ఎండీ శ్రవణ్‌కుమార్,ఉపాధ్యక్షుడు నందీశ్, హెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ జయప్రద, ధనంజయ్‌సింగ్, విద్యాసాగర్, ముద్రిక ఖందేల్వేల్, ప్రిన్సిపాల్ అప్పారావు, సెక్రటరీ సాయిరాం పాల్గొన్నారు.



గోల్కొండ కోటపై వెలసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో శనివారం ఈవోగా నియమితులైన వసంతను బోనాల ఉత్సవ కులవృత్తుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు శివశంకర్, సలహాదారు సాయిబాబాచారి, ప్రతినిధులు ఆర్.నర్సింగ్ రావు, శంకర్ పటేల్, నవీన్, ఆలయ పూజారి సర్వేశ్ చారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్‌చారి పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు..

గోల్కొండ జగదాంబిక ఎల్లమ్మ హుండీని శనివారం ఆలయ ఆవరణలో లెక్కించారు. ఆదాయం రూ. 1,25,394 వచ్చిందని ఈవో వసంత్ తెలిపారు. మాజీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్‌కుమార్, కులవృత్తుల సంఘం సలహాదారు బి.సాయిబాబాచారి, అధ్యక్షుడు తంగడ్‌పల్లి శివశంకర్, అర్చకులు సర్వేశ్ చారి పాల్గొన్నారు.

